సండే మ్యాగజైన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-08-2025,గురువారం

# తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు



.కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకూ కుండపోత వర్షాలు

.40 సెంటీమీటర్లకు పైగా వర్షం పడటంతో పలు ప్రాంతాలు పూర్తిగా నీటమునిగిపోయాయి

.కామారెడ్డిలో ఓ ఇంటి గోడ కూలి వైద్యుడు మృతి చెందారు.

**హైదరాబాద్, ఆగస్టు28:**తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆగస్టు నెల మొదటి వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తృతంగా కురుస్తున్నాయి. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత తీవ్రరూపం దాల్చటంతో వర్షాల ప్రభావం మరింతగా పెరిగింది. దీంతో అనేక ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదవుతోంది. వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతుండటంతో గ్రామాలు, పట్టణాలు జలమయం అవుతున్నాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు వరద నీటిలో మునిగిపోతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కూడా వర్షాలు విస్తృతంగా కురుస్తున్నాయి. నగరంలోని అనేక కాలనీలు నీటమునిగిపోయాయి. పలు ప్రధాన రహదారులపై వర్షపు నీరు చేరడంతో ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలిగింది. మియాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ వంటి బిజీ ప్రాంతాల్లో వర్షం కారణంగా రవాణా అంతరాయానికి గురైంది. హైదరాబాదులో పాతబస్తీ ప్రాంతంలో కూడా వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం వాతావరణ శాఖ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా హెచ్చరికలు జారీ చేసింది. ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తూ అక్కడ భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆ జిల్లాలు హైదరాబాద్, కామారెడ్డి, మెదక్, మేడ్చల్, సిద్దిపేట, యాదాద్రిభువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, నిజామాబాద్. ఈ జిల్లాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మిగిలిన 24 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటిస్తూ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. వర్షాల కారణంగా పలు జిల్లాల్లో రహదారులు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లడంతో వంతెనలపై నీరు నిలిచిపోయింది. రహదారులు తెగిపోవడంతో గ్రామాలు, పట్టణాల మధ్య రవాణానిలిచిపోయింది. రైతులు కూడా భారీవర్షాల వల్లనష్ట పోతున్నారు. ఇప్పటికే వర్షాల కారణంగా పంటలు నీట మునిగిపోయాయి. ముఖ్యంగావరి, మొక్కజొన్న, పత్తిపంటలకు నష్టం కలుగుతుందని వ్యవసాయ శాఖఅధికారులు వెల్లడిస్తున్నారు. భారీ వర్షాల ప్రభావం కామారెడ్డి జిల్లాలో తీవ్రంగా ఉంది. గత 14 గంటల్లోనే ఈ జిల్లాలో దాదాపు 500 మిల్లిమీటర్ల (50 సెంటీమీటర్లు) వర్షపాతం నమోదైందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ప్రధాన రహదారులు వరద ప్రవాహంలో చిక్కుకోవడం సాధారణంగా 100200 మిల్లీమీటర్ల వర్షానికే వరదలు వచ్చే పరిస్థితులు నెలకొంటాయని.. అలాంటిది కేవలం గంటల వ్యవధిలోనే ఇంత భారీ వర్షం కురవడంతో అనేక గ్రామాలు నీట మునిగాయి. హైవేలు, ప్రధాన రహదారులు వరద ప్రవాహంలో చిక్కుకోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కామారెడ్డి జిల్లాలోని రాజంపేటలో బుధవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు 136 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆ తర్వాత వర్షం తీవ్రత మరింత పెరిగి, ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏకంగా 363 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ పరిస్థితి చూసి గతంలో ఎన్నడూ ఇంతటి వర్షం చూడలేదని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలు ఇంకా కొనసాగుతాయని.. మొత్తం వర్షపాతం 550600 మిల్లీమీటర్లకు చేరుకునే అవకాశంఉందనిఅంచనా వేస్తున్నారు. ఈమేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇకహైదరాబాద్‌నగరంలో ప్రస్తుతంజోరుగావర్షం కురుస్తోంది. తెల్లవారుజాము నుంచే వర్షం మెదలైంది.



# భారీ వర్షాలకు పలు రైళ్లు రద్దు

**హైదరాబాద్, ఆగస్టు28:**గత రెండు రోజులుగా తెలంగాణరాష్ట్రం అంతటా కురుస్తున్న భారీ వర్షాలు రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమైపోగా, వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో రైల్వే ట్రాక్‌లు కూడా దెబ్బతినడం, కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడం వల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సౌత్ సెంట్రల్ రైల్వే కీలక నిర్ణయం వరద పరిస్థితుల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు అప్రమత్తమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ నుంచి నడిచే పలు రైళ్లు రద్దు చేయబడ్డాయి. కొన్ని రైళ్లు దారి మళ్లించబడ్డాయి. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదలైంది. రద్దైన రైళ్లు బుధవారం రద్దైన రైళ్లు:కరీంనగర్–కాచిగూడ, కాచిగూడ–నిజామాబాద్ (77643), మెదక్–కాచిగూడ (57302), కాచిగూడ–మెదక్ (77603), ఆదిలాబాద్ – తిరుపతి (17406), గురువారం రద్దైన రైళ్లు: మెదక్ – కాచిగూడ (77604), బోధన్ – కాచిగూడ (57414), నిజామాబాద్ – కాచిగూడ (77644) అలాగే మహబూబ్‌నగర్–కాచిగూడ, షాద్‌నగర్–కాచిగూడ సర్వీసులు కూడా తాత్కాలికంగా రద్దు చేసినట్టు అధికారులు తెలిపారు. వరద నీటితో ట్రాక్‌లు మునిగిన ప్రాంతాలు కామారెడ్డి–బికనూర్ – తలమడ్ల, అకన్పేట్–మెదక్ రైల్వే ట్రాక్‌లపై వరద నీరు అధికంగా ప్రవహిస్తోంది. దీనివల్ల రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని బట్టి రైళ్ల రద్దు, దారి మళ్లింపులు ఇంకా పెరిగే అవకాశం ఉందని రైల్వే అధికారులు హెచ్చరించారు. దారి మళ్లించిన రైళ్లు 17663 రాయచూర్ – పర్బాని ఎక్స్‌ప్రెస్ : వికారాబాద్ – పర్లి వైజ్యనాథ్ – పూర్ణ మీదుగా మళ్లింపు. 17664 నాందేడ్ – రాయచూర్ ఎక్స్‌ప్రెస్ : నాందేడ్ – పూర్ణ – పర్లి వైజ్యనాథ్ – వికారాబాద్ మీదుగా మళ్లింపు. >>2



# పెన్షన్లు తెచ్చింది మనమే .. వాళ్లకు మాట్లాడే అర్హతే లేదు : చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు28:**తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమానికి చిరునామా తెలుగుదేశం పార్టీనే అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. పింఛన్లను దశలవారీగా పెంచి, ప్రజల సంక్షేమంలో ముందుంటున్నాం'అని స్పష్టం చేశారు. వైసీపీ విమర్శలు చేయడం సరైనది కాదని ఆయన గట్టిగా చెప్పారు. పింఛన్లురూ.30 నుంచి రూ.4,000కు పెంచిన చరిత్ర టిడిపి వద్దే ఉంది. వృద్ధాప్యం పింఛన్లు రూ.2,875 పెరిగాయని చెప్పారు. దివ్యాంగుల పింఛన్లు రూ.500 నుంచి రూ.6,000య్యాయి. డయాలసిస్ బాధితులకు రూ.10,000, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రూ.15,000 స్కీమ్ ద్వారా అండగా నిలిచింది. మరింతగా, అన్ని 63లక్షల లబ్ధిదారులను ప్రతి నెల ఒకటే తేదీన పింఛన్లు అందజేస్తున్నామని చెప్పారు. ఇది స్త్రీల, వృద్ధుల, పింఛన్ల బాధితుల పట్ల ప్రభుత్వ అనుభవంతో కూడిన శ్రద్ధ. అబద్ధాలకు కట్టుబడే గద్దె వైసీపీపై మాటాడే అర్హతే లేని పార్టీ విమర్శిస్తోందని" చంద్రబాబు విమర్శించారు. గతంలో అనర్హులకే పింఛన్లు పోసినారని, ప్రస్తుతం అవినీతి నివారణకు కట్టుబరై నిజమైన అర్హులకే న్యాయం చేయాలని" సంకల్పించామని చెప్పారు. తాత్కాలిక సర్టిఫికెట్లతో కూడిన పరిస్థితులలోనూ, నోటీసులు లేకుండా పింఛన్లు అందించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్6 హామీలు ఇప్పుడు సూపర్ హిట్ అవుతున్నాయి."అని అన్నారు. ఉదాహరణకు: >>2

# ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద. 69 గేట్లు ఎత్తివేత



**విజయవాడ, ఆగస్టు28:**ఆంధ్రప్రదేశ్‌లో వర్షాల బీభత్సం కొనసాగుతోంది. గత వారం మొదలుకొని ఈ వారం వరకూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాలు రాష్ట్ర ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా, రవాణా వ్యవస్థ దెబ్బతింది. ముఖ్యంగా కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో వరద ప్రభావం మరింత పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో పడుతున్న వర్షాల కారణంగా కృష్ణా నదికి వరద ప్రవాహం భారీగా పెరిగింది. ప్రస్తుతం ప్రకాశంబ్యారేజీకి3,03,000 క్యూసెక్కుల నీరుచేరుతోంది. వరద ఒత్తిడిని నియంత్రించేందుకు అధికారులు బ్యారేజీ 69 గేట్లను ఎత్తి 2,97,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీటి విడుదల వల్ల కృష్ణా పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశించారు. పులిచింతల నుంచి వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. మరో రెండు మూడు గంటల్లోనే నీటి స్థాయి పెరగవచ్చని, దాంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు ఇప్పటికే అన్ని విభాగాలకు అలర్ట్ జారీచేశారు. ఇప్పటికే అధికారులు కృష్ణానది పరివాహక ప్రాంతప్రజలను అప్రమత్తంచేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను కూడా అప్రమత్తం చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో అల్పపీడనం వల్ల ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.. విజయవాడ నగరంలో వర్షం నీరురోడ్ల మీద నిలిచిపోయింది.. రోడ్లు కాలువలలా మారాయి. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నీరు బయటకు వస్తోంది. ప్రజల జీవనం స్తంభించింది. మళ్లిస్తున్నారు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని స్కూళ్లకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది కట్టెలేరు వంతెనపై వరద ఉధృతి పెరిగింది.. అధికారులు వరద నీటిని మళ్లిస్తున్నారు. మైలవరం, గన్నవరం, పామర్రు, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, పెనమలూరు, మచిలీపట్నం, అవనిగడ్డ ప్రాంతాల్లో వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు ఏలూరు జిల్లాలో కూడా భారీ వర్షాలు >>2

## భారత బంగారం ధరలపై ప్రభావం, వినాయక చవితి సీజన్‌లో కొనుగోళ్లు తగ్గాయి



**న్యూఢిల్లీ, ఆగస్టు28:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై విధించిన 50 సుంకాలు 27,2025 నుంచి అమల్లోకి వచ్చాయి, ఇది భారత ఎగుమతులపై గణనీయమైన ప్రభావం చూపిస్తోంది. ఈ సుంకాలు భారతదేశం రష్యా నుంచి తగ్గింపు ధరలతో కొనుగోలు చేస్తున్న చమురును శిక్షించే ఉద్దేశంతో విధించబడ్డాయి. ఈ నేపథ్యంలో బంగారం ధరలు తీవ్రహెచ్చు తగ్గులకు లోనయ్యాయి, వినాయకచవితి పండుగ సీజన్‌లో బంగారం కొనుగోళ్లు గణనీయంగా తగ్గాయి. బంగారం ధరల్లో మార్పులుతాజా ధరలు (ఆగస్టు 28, 2025):తెలుగు రాష్ట్రాల్లో 10గ్రాముల24క్యారట్ల బంగారంధర1,02,600 వద్దట్రేడ్ అవుతోంది, రోజువారీ 160 పెరుగుదలతో.100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర 10,26,000,1,600 పెరిగింది. గ్రాము ధరలు: 24క్యారట్:10,260(16పెరిగింది). 22 క్యారట్: 9,405.18 క్యారట్:7,695. ప్రధాన నగరాల్లో ధరలు:హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం: 10గ్రాముల24 క్యారట్1,02,600, 22 క్యారట్ 94,050, 18 క్యారట్ 76,950. చెన్నై:18 క్యారట్77,750. ముంబై:18 క్యారట్ 76,950. ఢిల్లీ:24క్యారట్ 1,02,750, 22క్యారట్ 94,200, 18క్యారట్ 77,080. ధరల పెరుగుదల కారణాలు:ట్రంప్ సుంకాలు భారత >>2

# 2025 ఏపీ జైళ్ల శాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల




**విజయవాడ, ఆగస్టు28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వ జైళ్ల శాఖ ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 14 ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. మంగళగిరి, కడప, నెల్లూరు జిల్లాల్లోని జైళ్లలో ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జైళ్ల శాఖలో వివిధ విభాగాల్లోని పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇవి ప్రధానంగా సిబ్బంది అవసరాన్ని బట్టి తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు. దరఖాస్తు చేసే ముందు అభ్యర్థులు నోటిఫికేషన్‌లోని పోస్టు వారీగా అర్హతలు, వయస్సు పరిమితి, అనుభవం వంటి వివరాలను పూర్తిగా చదవాలి. ఈ ప్రకటన కింద మొత్తం 14 పోస్టులను వివిధ విభాగాల్లో భర్తీ చేయనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 25వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పోస్టుల వివరాలు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పోస్టుల సంఖ్య: 2, అకౌంటెంట్ కమ్‌క్లర్క్ పోస్టులసంఖ్య:2, కౌన్సిలర్/సోషలవర్కర్/సైకాలజిస్ట్/కమ్యునిటీ వర్కర్ పోస్టుల సంఖ్య: 4, నర్స్ (మేల్) పోస్టుల సంఖ్య: 2, వార్డ్ బాయ్ పోస్టుల సంఖ్య: 2, పీర్ ఎడ్యుకేటర్ పోస్టుల సంఖ్య: 2, పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఎస్సీ డిగ్రీ, జీఎన్ఎంలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే సంబంధిత పనిలో అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి తప్పనిసరిగా 21 ఏళ్ల నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. ఆసక్తి కలిగిన వారు సెప్టెంబర్ 09, 2025వ తేదీలోపు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చఅంటే నింపిన దరఖాస్తులను కింది సంబంధిత అడ్రస్‌లో పోస్టు ద్వారా లేదా లేదంటే స్వయంగా వెళ్లి అందించవల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో దరఖాస్తు ఫీజు కింద ఓసీ అభ్యర్థులు రూ.400, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.300 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే విద్యార్హతల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. రాత పరీక్ష లేకుండానే విద్యార్హతల ఆధారంగా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పోస్టులకు నెలకు:రూ.30,000 అకౌంటెంట్ కమ్‌క్లర్క్ పోస్టులకు నెలకు: రూ.18,000కౌన్సిలర్/సోషల్‌వర్కర్/సైకాలజిస్ట్/కమ్యునిటీ వర్కర్ పోస్టులకు నెలకు: రూ.25,000నర్స్ పోస్టులకు నెలకు: రూ.20,000వార్డ్ బాయ్ పోస్టులకు నెలకు: రూ.20,000పీర్ ఎడ్యుకేటర్ పోస్టులకు నెలకు: రూ.10,000నింపిన దరఖాస్తులు పంపించవల్సిన చిరునామా ఇదే..డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, గుంటూరు రాగ్నే, కొల్లిస్ రెసిడెన్సీ, 7వ లైన్, రాజ రాజేశ్వరి నగర్, ఆశ్రమ రోడ్, తాడేపల్లి, గుంటూరు జిల్లా 522501..

# ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు టెర్రరిస్టులు హతం



**న్యూఢిల్లీ, ఆగస్టు28:**జమ్మూకశ్మీర్ బండిపొరా జిల్లాలోని గురెజ్ సెక్టార్‌వద్ద గురువారం ఉద్రిక్తత నెలకొంది. సరిహద్దు నియంత్రణ రేఖ వెంట చొరబాటుకు యత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భారత సైన్యం ఎన్‌కౌంటర్‌లో హతమార్చింది. ఈ ఆపరేషన్‌ను నౌషెరా నార్ పేరుతో విజయవంతంగా నిర్వహించినట్లు సైన్యం ప్రకటించింది. ఆర్మీ జమ్మూకశ్మీర్ పోలీసుల సంయుక్త ఆపరేషన్ ఈ ఎన్‌కౌంటర్ జమ్మూకశ్మీర్ పోలీసులు అందించిన నిఘా సమాచారం ఆధారంగా జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే ఆర్మీ, పోలీసు బలగాలు సంయుక్తంగా ఆ ప్రాంతంలో భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో సరిహద్దు దాటేందుకు ప్రయత్నిస్తున్న అనుమానాస్పద కదలికలు గమనించబడ్డాయి. వారిని లొంగిపోవాలని సైన్యం హెచ్చరించగా, ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించారు. దీంతో సైనికులు ఎదురుదాడి చేసి, ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్ ఉగ్రవాదులు ఇంకా దాగి ఉన్నారనే అనుమానంతో గురెజ్ సెక్టార్ పరిసర ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. అదనపు బలగాలను రంగంలోకి దింపి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వల్ల సరిహద్దు భద్రతా దళాల అప్రమత్తత మరోసారి రుజువైంది. ఇటీవలి చొరబాటు యత్నాలు జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో చొరబాటు యత్నాలు తరచుగా జరుగుతున్నాయి. ఈ నెల ప్రారంభంలో పూంచ్ జిల్లాలో కూడా ఇలాంటి ప్రయత్నం జరిగింది. అప్పుడు ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది. అలాగే, రెండు రోజుల ముందు పహెల్గాంలో జరిగిన ఉగ్రదాడికి బాధ్యులైన ముగ్గురు ఉగ్రవాదులను శ్రీనగర్ సమీపంలోని అడవుల్లో భద్రతా బలగాలు హతమార్చాయి.

## 15 రోజుల బంద్ - పండగలు, వీకెండ్స్‌తో పూర్తి లిస్ట్




సెప్టెంబర్2025లో భారతదేశంలో బ్యాంకులకు మొత్తం15 రోజుల సెలవులుఉంటాయి, ఇందులో పండగలు, వీకెండ్స్, రెండో మరియు నాల్గో శని వారాలు ఉన్నాయి. ఈ సెలవులు రాష్ట్రాలు మరియు ప్రాంతాలను బట్టి మారుతాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం, ఈ సెలవులు బ్యాంకు లావాదేవీలకు ఆటంకం కలిగించవచ్చు, కానీ నెట్ బ్యాంకింగ్, సేవలు అందుబాటులో ఉంటాయి.

# భారత బంగారం ధరలపై ప్రభావం

>> ఎగుమతులపై (ముఖ్యంగా జెమ్స్ జ్యువెలరీ, టెక్స్‌టైల్స్) ప్రభావం చూపడంతో, ఆర్థిక అనిశ్చితి పెరిగింది. దీనితో పెట్టుబడిదారులు బంగారం వంటి సురక్షిత ఆస్తుల వైపు మొగ్గారు, ఫలితంగా ధరలు పెరిగాయి.అంతర్జాతీయంగా బంగారం ధర ఆగస్టులో 1.6 పెరిగి, 10 గ్రాములకు ..99,665కి చేరింది. రూపాయి విలువ క్షీణత, యూఎస్ డాలర్ బలహీనత, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు కూడా బంగారం ధరలను పెంచాయి.గత రెండేళ్లలో బంగారం ధరలు 70 పెరిగాయి (ఆగస్టు 2023లో ..59,220 నుంచి ఆగస్టు 2025లో ..1,00,750కి).వినాయక చవితి సీజన్‌లో కొనుగోళ్లు తగ్గాయిపండుగ డిమాండ్ తగ్గుదల: వినాయక చవితి సందర్భంగా సాధారణంగా బంగారం కొనుగోళ్లు పెరుగుతాయి, కానీ ఈ సంవత్సరం ధరల అస్థిరత, సుంకాల ప్రభావం వల్ల కొనుగోళ్లు భారీగా తగ్గాయి. సెప్టెంబర్‌లో ధరలు తగ్గవచ్చనే అంచనాలతో సామాన్యులు కొనుగోళ్లను వాయిదా వేస్తున్నారు.ఎగుమతి ప్రభావం: జెమ్స్ జ్యువెలరీ సెక్టర్‌పై 50 సుంకాలు గణనీయమైన ఒత్తిడి తెచ్చాయి. భారతదేశం 2024లో యూఎస్‌కు 10.3 బిలియన్ విలువైన టెక్స్‌టైల్స్, జ్యువెలరీ ఎగుమతి చేసింది, కానీ ఈ సుంకాలతో ఎగుమతులు 4045 తగ్గవచ్చని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల దేశీయంగా బంగారం ధరలపై ఒత్తిడి పెరిగింది.భారత బంగారం ధరలపై ప్రభావం, వినాయక చవితి సీజన్‌లో కొనుగోళ్లు తగ్గాయి భారత ప్రభుత్వ స్పందన మోదీ స్టాండ్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సుంకాలను"అన్యాయం, అసమంజసం"గా విమర్శించారు. రైతులు, చిన్న వ్యాపారాలను కాపాడుకోవడం తమ ప్రాధాన్యత అని,స్వదేశీ" ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ చర్యలు: ఎగుమతిదారులకు సపోర్ట్ చేసేందుకు కొత్త ప్రోత్సాహకాలను పరిశీలిస్తోంది. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ ప్రకారం,ఈ సుంకాలు 60.2 బిలియన్ విలువైన ఎగుమతులను ప్రభావితం చేస్తాయి, ముఖ్యంగా జెమ్స్ జ్యువెలరీ, టెక్స్‌టైల్స్, సీఫుడ్ వంటి రంగాలను.వ్యూహం: భారతదేశం ఇతర మార్కెట్‌లను (వియత్నాం,బంగ్లాదేశ్) అన్వేషిస్తోంది మరియు దేశీయ వినియోగాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది.బంగారం ధరల భవిష్యత్తు సెప్టెంబర్ అంచనాలు: యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు, రూపాయి విలువ క్షీణత వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేయవచ్చు. కొందరు నిపుణులు సెప్టెంబర్‌లో ధరలు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు, దీనివల్ల ఆగస్టులో కొనుగోళ్లు తగ్గాయి.సురక్షిత ఆస్తి: ట్రంప్ సుంకాల వల్ల ఆర్థిక అనిశ్చితి పెరగడంతో, బంగారం సురక్షిత పెట్టుబడిగా ఆకర్షణ పెరిగింది. 2025లో బంగారం 31 రాబడిని అందించింది, అంతర్జాతీయంగా 28 రాబడితో ఉత్తమ ఆస్తుల్లో ఒకటిగా నిలిచింది.

# భారీ వర్షాలకు పలు రైళ్లు రద్దు

>> 17019 హిసార్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ : పర్బాని-పర్లి వైజ్యనాథ్-వికారాబాద్-హుస్సేన్ సాగర్ జంక్షన్ - హైదరాబాద్ దక్కన్ మీదుగా మళ్లింపు.రైల్వే అధికారుల హెచ్చరిక ప్రస్తుతం పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని, వర్షాలు కొనసాగితే రైళ్ల రద్దు లేదా మార్గమార్పులు మరింత ఉండే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ప్రయాణికులు తాజా అప్‌డేట్స్ కోసం రైల్వే అధికారిక వెబ్‌సైట్ లేదా హెల్ప్‌లైన్ ద్వారా సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

# ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద. 69 గేట్లు ఎత్తివేత

>> పడుతున్నాయి.ఎగువ నుంచి వస్తున్న నీటితో గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. ఏలూరు జిల్లాలో అన్ని స్కూళ్లకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది..జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి సెలవులకు సంబంధించిన ఆదేశాలు జారీ చేశారు.భారీ వర్షాలు కురుస్తుండటంతో.. గోదావరికి వరద పెరగడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. కుక్కునూరుదాచారం మధ్య ప్రవహిస్తున్న గుండేటి వాగు పొంగిపొర్లుతుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజల్ని ముందుగానే అధికారులు అలర్ట్ చేశారు.

# పెన్షన్లు తెచ్చింది మనమే

>> 16,347 ఉపాధ్యాయుల భర్తీ తల్లికి వందనం ప్రోగ్రాం అన్ని తల్లులకుఅన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ పథకాలు పునరుద్ధరణ మహిళలకి ఉచిత ప్రయాణం చేనేత, బ్రాహ్మణ వర్గాలకి ఉచిత విద్యుత్ మత్స్యకారులకు వేట విరామ భృతి రూ.20,000 ఈ కార్యక్రమాలు ప్రజల్లో ప్రచారానికి బలం తెస్తాయని సీఎం చెప్పారు. ఈ పరిణామాలను"సూపర్ 6 సూపర్ హిట్" పేరుతో సెప్టెంబర్ 6న అనంతపురంలో భారీ సభలో ప్రస్తావించనున్నారు.పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయాన్ని ఆయన అభినందించారు. ఇప్పటి స్ఫూర్తితో భవిష్యత్‌లో కూడ కూటమిగా గెలవాలి అని చెప్పారు.ప్రతిపక్షం చిన్న తప్పును బొగ్గినలా చూపిస్తూ వేగంగా దెబ్బతీయాలని చూస్తోంది. అందుకే జిల్లా రాష్ట్ర కమిటీలను త్వరగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శాశ్వత రాజకీయాలు ప్రజల గుండెల్లో నిలిచే మార్గం, తాత్కాలిక రాజకీయాలు ఇబ్బంది పెడతాయంటూ స్పష్టం చేశారు. కష్టపడి పనిచేసే వారికి పెద్దపీట పార్టీలోనే ఉంటుంది.

# ట్రంప్ టారిఫ్ దెబ్బ.. భారత్ కు ముప్పులేదంటున్న నిపుణులు



**వాషింగ్టన్,ఆగస్టు28:** అమెరికా అధ్యక్షుడిగా రెండవసారి ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి డొనాల్డ్ ట్రంప్ ప్రపంచదేశాలపై అధిక సుంకాల యుద్ధానికి దిగుతున్నారు. ప్రపంచ దేశాలపై రోజుకో విధంగా టారిఫ్లతో బెదిరిస్తున్నారు.తాజాగా భారత్‌ను టారిఫ్‌లతో తొక్కేయాలని ప్రయత్నిస్తోందని ప్రపంచమంతా వాపోతుంది.అయితే ఈ ఆర్థిక యుద్ధంలో అసలు బలమైన కార్డులు మాత్రం భారత్ చేతిలోనే ఉన్నాయని నిపుణుల అభిప్రాయం. ఇందుకు కారణం భారతదేశం ప్రస్తుతపరిస్థితుల్లో కేవలం అమెరికా పైనే ఆధారపడటం లేదు. గ్లోబల్ సౌత్ మార్కెట్లలో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా తన వ్యాపారాన్ని విస్తరించేందుకు పాధాన్యం ఇస్తోంది. ఒక తలుపు మూసుకున్నా, మరో ఆరు తలుపులు తెరిచేస్థితిలో భారత్ ఉంది.తాత్కాలిక ఒత్తిడి తప్ప దీర్ఘకాలిక వ్యూహం కాదు ప్రస్తుతం అమెరికా విధిస్తున్న టారిఫ్ లు తాత్కాలిక ఒత్తిడి తప్ప దీర్ఘకాలిక వ్యూహం కాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఎందుకంటే భారత్కు అమెరికా ఎంత ముఖ్యమో అమెరికాకు కూడా భారత్ అంటే ముఖ్యమని అంటున్నారు. భారత మార్కెట్ని కోల్పోవడం అమెరికాకి ఏమాత్రం సరికాదు. అందుకే ప్రస్తుత టారిఫ్లను ఒకరకమైన రాజకీయ, ఆర్థికంగా ఆట పట్టిస్తున్నట్లుగా భావించవచ్చు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి గ్లోబల్ సౌత్ మార్కెట్లలో విస్తరించాలి. అమెరికా మార్కెట్లో కేవలం 34 కోట్లు మంది వినియోగదారులు ఉన్నా, గ్లోబల్ సౌత్ మార్కెట్లో మాత్రం 600 కోట్లమంది వినియోగదారులు ఉన్నారు. ఈ సంఖ్యల తేడా ఒక్కటే భారత్ వ్యూహాన్ని స్పష్టంగా చూపిస్తుంది. భారత్ కు బలమైన రక్షణకవచం అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కొనే సమయంలో, విదేశీ డిమాండ్ భారత్ కు బలమైన రక్షణ కవచంగా నిలుస్తోంది.రాబోయే జీఎస్టీ సంస్కరణలు,మార్కెట్లోకి వస్తున్న అదనపు ద్రవ్యం, దేశీయ వినయోగాన్ని పెంచేలా చేస్తాయి. ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం తగ్గినా, దేశీయ డిమాండ్ వల్ల ఆ లోటును కొంతవరకు పూడ్చుకోవచ్చు.చక్రవర్తి కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా చెబుతున్నారు.బీజేసీ నాయకుడు సావియో రోడ్రిగ్స్ అభిప్రాయం ప్రకారం, అమెరికా విధిస్తున్న 50శాతం టారిఫ్లు టెక్స్టైల్, లెదర్ వంటి కార్మికాధారిత రంగాలను దెబ్బతీయొచ్చు. దీనివల్ల లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అయినప్పటికీ భారత్ ఈ సవాళ్లను ఎదుర్కొనే శక్తి కలిగి ఉందని భారత ఆర్థిక నిపుణులు అంటున్నారు. కేవలం రష్యా నుంచి అధికమొత్తంలో చమురు దిగుమతి చేసుకోవడం గిట్టని ట్రంప్ ఏకంగా 25 నుంచి 50శాతం సుంకాలకు పెంచారు. పెంచిన టారిఫ్ లు 26వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి.

# మెదక్ - కొత్తపల్లి మధ్య నిలిచిన రాకపోకలు

మెదక్ జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లుతోంది. తాజాగా, మెదక్‌కొత్తపల్లి మధ్య ఉన్న గజిరెడ్డిపల్లి వద్ద ఉన్న బ్రిడ్జి భారీ వరదలకు కొట్టుకుపోయింది.బ్రిడ్జి పిల్లర్లతో సహా కూలిపోవడంతో ఈ ప్రాంతంలో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ఈ సంఘటన స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగించింది. వాహనదారులు, ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో గమ్యస్థానాలకు చేరుకోలేకపోయారు.మెదక్-కొత్తపల్లి మధ్య నిలిచిన రాకపోకలుబ్రిడ్జి కూలిపోవడంతో మెదక్ మరియు కొత్తపల్లి మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఇది ఈ ప్రాంతంలోని గ్రామాల మధ్య సంబంధాలను తెంచింది.అత్యవసర పనుల మీద వెళ్లాల్సిన వారు,విద్యార్థులు,ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి, పరిస్థితిని సమీక్షించారు.తాత్కాలికంగా రాకపోకలను పునరుద్ధరించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ బ్రిడ్జి కూలిపోవడం వల్ల పారిశ్రామిక మరియు వ్యవసాయ కార్యకలాపాలు కూడా ప్రభావితమయ్యాయి.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనఈ దుర్ఘటన నేపథ్యంలో,అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రవాహాలు ఎక్కువగా ఉన్నందున వాగులు, వంకలను దాటడానికి ప్రయత్నించవద్దని హెచ్చరించారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు వర్షాకాలంలో ప్రజల భద్రతకు ఎంత ముఖ్యం అని తెలియజేస్తున్నాయి.

# రాహుల్ గాంధీ యాత్రలో పాల్గొన ఎంకే స్టాలిన్ పై అన్నామలై విమర్శలు!



**బెంగళూరు,ఆగస్టు28:**బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రకు మద్దతుగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆగస్టు27,2025న ముజఫర్‌పూర్‌లో చేరడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ యాత్రలో రాహుల్ గాంధీ,ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్,స్టాలిన్‌తో కలిసి ఒకే వాహనంపై కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.అయితే,ఈ పర్యటనపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది, డీఎంకే గతంలో బీహారీలను కించపరిచిన వ్యాఖ్యలను తెరపైకి తెచ్చి దాడి చేసింది.యాత్ర వివరాలు యాత్ర లక్ష్యం:ఆగస్టు 17, 2025న పూర్ణియాలో ప్రారంభమైన ఈ 16 రోజుల యాత్ర, బీహార్‌లోని 20 జిల్లాల్లో 1,300 కి.మీ.సాగుతూ,సెప్టెంబర్ 1న పాట్నాలో ముగియనుంది. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో 65 లక్షల ఓటర్ల పేర్లు తొలగించడం ద్వారా ఓటర్ల హక్కులను కాలరాస్తున్నారని ఇండియా కూటమి ఆరోపిస్తోంది. ఈ యాత్ర ఓటర్ల హక్కులను కాపాడేందుకు,ఎన్నికలలో మోసాలను ఎండగట్టడానికి రూపొందించబడింది.స్టాలిన్ పాల్గొనడం: ముజఫర్‌పూర్‌లో స్టాలిన్, డీఎంకే ఎంపీ కనిమొళి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా, సీపీఐ(ఎంఎల్) నేత దీపాంకర్ భట్టాచార్యతో కలిసి రాహుల్, తేజస్వీలతో ర్యాలీలో పాల్గొన్నారు. స్టాలిన్ ఎన్నికల కమిషన్‌ను బీజేపీ"పావు"గా మార్చిందని, 65 లక్షల ఓటర్ల తొలగింపు ప్రజాస్వామ్య హత్య" అని విమర్శించారు.కనిమొళి వ్యాఖ్యలు: కనిమొళి శ్రీలో రాహుల్,తేజస్వీ,స్టాలిన్‌లను భారత భవిష్యత్తు"గా అభివర్ణించి,బీజేపీ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమిఐక్యతను ప్రదర్శించింది.బీజేపీ విమర్శలు డీఎంకే వ్యాఖ్యలపై దాడి:బీజేపీ తమిళనాడు మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై, స్టాలిన్ బీహార్ పర్యటనను "కపట రాజకీయం"గా విమర్శించారు. 2023లో డీఎంకే ఎంపీ దయానిధి మారన్ బీహారీలను ఇళ్లు కట్టేవారు,టాయిలెట్లు శుభ్రం చేసేవారు" అని, ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని నాశనం చేయాలి" అని చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, ఈ వ్యాఖ్యలను బీహార్‌లో పునరావృతం చేయాలని సవాల్ విసిరారు.అన్నామలై ఆరోపణలు: స్టాలిన్ బీహారీలను "అవిద్యాంతులు, పానీపూరి అమ్మేవారు"గా కించపరిచారని,ఇప్పుడు వారి ఓట్ల కోసం బీహార్ వెళ్లడం"సిగ్గుచేటు" అని అన్నామలై శ్రీలో పేర్కొన్నారు.డీఎంకే నేతలు,వారి మిత్రపక్షాల వ్యాఖ్యలను సమర్థిస్తూ ఒక వీడియో సంకలనాన్ని కూడా విడుదల చేశారు.ఇతర బీజేపీ నేతలు: కేంద్ర మంత్రిఎల్.మురుగన్ స్టాలిన్ బీహార్‌లో ఏ భాషలోమాట్లాడతారని,ఆంగ్లంలో మాట్లాడితే అది వలస మనస్తత్వం"ను ప్రతిబింబిస్తుందని విమర్శించారు. బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేసవన్ స్టాలిన్ గణేష్ చతుర్థి శుభాకాంక్షలు చెబుతారా అని ప్రశ్నించారు, డీఎంకే గతంలో హిందూ పండుగలను వ్యతిరేకించిందని ఆరోపించారు.రాహుల్ గాంధీ యాత్రలో పాల్గొన ఎంకే స్టాలిన్ పై అన్నామలై విమర్శలు!రాహుల్ గాంధీ యాత్రలో పాల్గొన ఎంకే స్టాలిన్ పై అన్నామలై విమర్శలు!ఇండియా కూటమి స్పందన స్టాలిన్ వాదన: బీహార్‌లో ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరిగితే బీజేపీ ఓడిపోతుందని స్టాలిన్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ మోసాలను బహిర్గతం చేశారని,బీజేపీ దానికి కోపంతో రాహుల్‌పై దాడి చేస్తోందని ఆరోపించారు.రాహుల్ గాంధీ ఆరోపణలు: బీజేపీ ద్వారా ఓట్లను చోరీ చేస్తోందని, ఎన్నికల కమిషన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌షాకు సహకరిస్తోందని రాహుల్ ఆరోపించారు.దళితులు,బీసీలు,మైనారిటీల ఓట్లను తొలగిస్తున్నారని,ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని విమర్శించారు. తేజస్వీయాదవ్: బీహార్ లో ఎన్డీఏ ప్రభుత్వంలో అవినీతిశిఖరాగ్రంలో ఉందని,ప్రక్రియలో4,000కోట్ల లంచాలు సేకరించారని ఆరోపించారు.తాను ముఖ్యమంత్రి అయితే 5 లక్షల ఉద్యోగాలు, ఉచిత విద్యుత్, యువ ఆయోగ్ వంటి వాగ్దానాలను నెరవేరుస్తానని చెప్పారు.

# యూరియా కోసం క్యూలైన్‌లో నిల్చొని ఫిట్స్ వచ్చి కింద పడిపోయిన రైతు



**హైదరాబాద్,ఆగస్టు28:** తెలంగాణలోని మంచిర్యాలజిల్లా, చెన్నూరు మండలం,దుగ్నేపల్లి గ్రామంలో ఒక రైతు యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడి అస్వస్థతకు గురయ్యారు.ఉదయం నుంచి ఎండలో గంటల తరబడి యూరియా కోసం ఎదురుచూస్తున్న రాజిరెడ్డి అనే రైతుఫిట్స్ వచ్చి కింద పడిపోయారు.ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో యూరియా సరఫరాలో ఉన్న సమస్యలను ఎత్తి చూపుతున్నాయి.రైతులు తమ పంటలకు అవసరమైన యూరియా కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.రైతుకు స్వల్ప గాయాలు,ఆసుపత్రికి తరలింపు యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన రాజి రెడ్డి ఒక్కసారిగా ఫిట్స్ వచ్చి కింద పడిపోవడంతో అక్కడున్న ఇతర రైతులు వెంటనే స్పందించారు.ఆయనను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనలో రాజి రెడ్డికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటన రాష్ట్రంలోని రైతుల్లో నెలకొన్న ఆందోళనను,వారికష్టాలను తెలియజేస్తుంది.ప్రభుత్వం పై విమర్శలు యూరియా కోసం రైతులు గంటల తరబడి ఎండలో వేచి చూడాల్సి రావడంపై ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ప్రతిపక్షాలు ఈ సమస్యపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో సరఫరా చేయడంలోప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను అందించాలని రైతులు, రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# భారత్ హెచ్చరికతో లక్షా 50వేల మంది పాక్ ప్రజలు సురక్షితం




**న్యూఢిల్లీ,ఆగస్టు28:**భారత్ పాకిస్థాన్ల మధ్య పహల్గాం ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. సింధునదీ జలాల విషయంపై రెండు దేశాలు పరస్పర ఆరోపణలు, హెచ్చరికలు చేసుకుంటూనే ఉన్నాయి. అయితే వీటన్నింటిని భారతదేశం పక్కన పెట్టి పాకిస్తాన్ ను మానవతాదృక్పథంలో భారీ వరదలు వస్తాయని హెచ్చరించింది. ఏక్షణంలోనైనా పాకిస్థాన్ లో సట్లేజ్, చినాబ్, రావి తదితర నదులపై ఉన్న జలాశయాలు గేట్లు ఎత్తబోతున్నామని రెండు రోజుల క్రితమే భారత్ పాకిస్తాన్కు సూచించింది. భారత్ హెచ్చరికంతో పాకిస్తాన్ అలెర్ట్ అయింది. ఆ దేశంలోని ప్రావిన్స్ లోని 1.50 లక్షలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇండియా సాయం వల్లే తాము బతికామంటూ మోదీని మెచ్చుకుంటూ పాకిస్తానీయులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ప్రత్యేకంగా భారత ప్రధాని మోదీకి థాంక్స్ చెబుతూ పోస్టులు పెడుతున్నారు.భారీ వర్షాలతో అతలాకుతలమైన పాకిస్తాన్ గత నెలరోజులుగా పాకిస్తాన్లో ఎడతెరపీ లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.ఆకస్మిక వరదల వల్ల వేలల్లో ప్రజలు మృత్యువాతపడ్డారు. ఈ ఏడాది రుతుపవనాల కాలంలో ఖైబర్ పఖుంక్వా ప్రావిన్,పంజాబ్, సింధ్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. ఆగస్టునెలలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి.జూన్లో కురిసిన భారీ వర్షాలకు 800 మందిపైగా ప్రజలు మరణించారు. బునేర్ జిల్లాలోనే ఆకస్మిక వరదల కారణంగా 300 మందికి పైగా చనిపోయినట్లు అధికారులు తెలిపారు.వాతావరణ మార్పుల వల్లే ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా 2022లో పాకిస్తాన్ మూడింట ఒక వంతు దేశం నీట మునిగింది. కాగా మరోసారి పాకిస్తాన్కు వరద ముప్పు ఉందని భారతదేశం పాకిస్తాన్ను హెచ్చరించింది.సట్లేజ్, చినాబ్, రావి వంటి నదులపై ఉన్న జలాశయాల గేట్లు ఎత్తబోతున్నామని రెండురోజుల క్రితమే భారత్ పాకిస్తాన్ను అలెర్ట్ చేసింది. అసలే తరచూ వర్షాలతో పాకిస్తాన్ ప్రజానీకం చిన్నాభిన్నం అవుతున్నది.దీంతో భారత్ హెచ్చరికతో పాక్ తనదేశ పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది.

# ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి లాబీయింగ్



**వాషింగ్టన్,ఆగస్టు28:**అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్: ట్రంప్ నోబెల్ శాంతి బహుమతికి అత్యంత అర్హులు." లేబర్ సెక్రటరీ లోరి ఛావేజ్ డి రేమర్:కార్యాలయంలో ట్రంప్ ఫ్లెక్సీ ఏర్పాటు,కార్మికుల కోసం పరివర్తనాత్మక నాయకుడు"గా ప్రశంస.ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్: ట్రంప్ పాలనలో ప్రజల్లో విశ్వాసం పెరిగింది. సోషల్ మీడియా:ఈ ప్రశంసల వీడియోలు శ్రీలో వైరల్, ట్రంప్‌ను శాంతి దూతగా చిత్రీకరిస్తున్నాయి.నోబెల్ కమిటీపై ఒత్తిడి ట్రంప్ నార్వే ఆర్థిక మంత్రికి ఫోన్ చేసి నోబెల్ నామినేషన్ గురించి చర్చించారు. నోబెల్ కమిటీలో ఐదుగురు సభ్యుల్లో ముగ్గురు ట్రంప్‌పై అసంతృప్తితో ఉన్నారు.కమిటీ చైర్మన్ జోర్గెన్ ఫ్రైడ్నెస్: ట్రంప్ అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని, మీడియాపై 100కు పైగా దాడులు చేశారని విమర్శ.విమర్శలు కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్: అమెరికన్ పౌరులపై మెరైన్లను ప్రయోగించిన వ్యక్తికి శాంతి బహుమతి సరికాదు."ఇజ్రాయెల్ జర్నలిస్ట్ గిడియాన్ లేవీ:ట్రంప్ స్థానం నోబెల్ వేదికపై కాదు,అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో."రాజకీయ విశ్లేషకులు:ట్రంప్‌కు శాంతి బహుమతి అవకాశాలు లేవని, లాబీయింగ్ చరిత్రలో నిలిచిపోతుందని అభిప్రాయం.

# పవన్ కళ్యాణ్ పై సుగాలీ ప్రీతి తల్లి ఆగ్రహం



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన సేనతో సేనాని కార్యక్రమంపై సుగాలీ ప్రీతి తల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తన కూతురికి న్యాయం చేయలేని పవన్, పార్టీ సమావేశాలు నిర్వహించడంపై ఆమె ప్రశ్నించారు. గిరిజనులు కేవలం ఓట్ల కోసం మాత్రమే పనికొస్తారా అని ఆమె నిలదీశారు. తన కూతురి హత్య కేసులో న్యాయం జరగనందుకు ఆమె పవన్ పై విమర్శలు చేశారు.ఈ వ్యాఖ్యలు ప్రజలలో తీవ్ర చర్చకు దారితీశాయి.హోం మంత్రి అనిత,శ్రీకాంత్‌పై ఆరోపణలు సుగాలీ ప్రీతి తల్లితన ఆవేదనలో భాగంగా హోం మంత్రి అనితపై కూడా ఆరోపణలు చేశారు. ఒక డ్రైవర్ హత్య కేసులో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినంత శ్రద్ధ సుగాలీ ప్రీతి కేసుపై ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. శ్రీకాంత్ అనే వ్యక్తికి పెరోల్ ఇప్పించడంలో చూపిన శ్రద్ధ తన కూతురికి న్యాయం చేయడంలో ఎందుకు లేదని నిలదీశారు. ఈ వ్యాఖ్యలు అధికార పార్టీ నాయకులపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తెలియజేస్తున్నాయి.ప్రత్యేక బృందాల ఏర్పాటుపై నిలదీత పవన్ కళ్యాణ్ ఒక డ్రైవర్ హత్య కేసులో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడాన్ని సుగాలీ ప్రీతి తల్లి ప్రస్తావించారు. కానీ తన కూతురి కేసు గురించి ఆలోచించడానికి పవన్‌కు సమయం లేదా అని ఆమె ప్రశ్నించారు.ఒకవైపు పవన్ కళ్యాణ్ పార్టీ బలోపేతం కోసం ప్రయత్నాలు చేస్తుంటే,మరోవైపు సుగాలీ ప్రీతి తల్లి ఆవేదన వ్యక్తం చేయడం గిరిజన సమస్యలు, న్యాయం విషయంలో నాయకుల నిబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఈ వ్యాఖ్యలు రాజకీయ నాయకులు ప్రజల సమస్యలకు ఎలా స్పందిస్తున్నారనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.



# స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి షాక్

**హైదరాబాద్,ఆగస్టు28:**స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి గద్వాల్‌లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జూపల్లి కృష్ణారావుకు అత్యంత సన్నిహితుడు, గద్వాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.ఈ నిర్ణయం అనంతరం ఆయన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి తమ రాజకీయ భవిష్యత్తు గురించి చర్చించారు.ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. కేశవ్ అనుచరులు మరియు కాంగ్రెస్ నాయకులలో ఇది ఆందోళన కలిగించింది.బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న కేశవ్ బృందం కేశవ్‌తో పాటు, దాదాపు 10 మంది కౌన్సిలర్లు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఈ చేరికలు గద్వాల్‌లో కాంగ్రెస్ పార్టీ బలాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.వచ్చే నెల సెప్టెంబర్ 6 లేదా 10వ తేదీన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఈచేరికలు జరగనున్నాయి. ఇది బీఆర్ఎస్ పార్టీకి స్థానికంగా మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది.గద్వాల్‌లో భారీ బహిరంగ సభకు ప్రణాళిక కేశవ్ మరియు అతని అనుచరుల చేరిక సందర్భంగా గద్వాల్‌లో ఒకభారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ ప్రణాళికలు వేస్తోంది.ఈ సభలో వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.ఈ బహిరంగ సభ ద్వారా బీఆర్ఎస్ పార్టీ గద్వాల్‌లో తమ పట్టును మరింత పెంచుకోవాలని చూస్తోంది. ఈ పరిణామాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఎట్టకేలకు ముగ్గురు వ్యక్తుల్ని కాపాడిన ఎస్డిఆర్ఎఫ్ బృందాలు




పోతారెడ్డి పేట చెరువు కట్ట పైనుండి పొలాల్లోకి వెళ్లివరద ఉధృతిలో పొలాలలో చిక్కుకున్న ముగ్గురు వ్యక్తులను గురించిన సమాచారంవిదితమే ఈరోజు ఉదయం రాష్ట్ర బెటాలియన్ బృందాలు,జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హామీద్,దుబ్బాకసీఐశ్రీనివాస్,భూంపల్లిఎమ్మార్వో,భూంపల్లి ఎస్ఐహరీష్, రెవిన్యూ డిపార్ట్మెంట్స్ సమన్వయంతో సమిష్టంగా బోట్లో ముగ్గురు వ్యక్తులను సురక్షితంగా బయటకు తీసుకొని వచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తంచేసి రెవిన్యూ పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞత తెలిపారు.



# మిరాయి ట్రైలర్ గూస్‌బంప్స్ గ్యారంటీ!





**టాలీవుడ్,ఆగస్టు28:** హనుమాన్ తో బాక్సాఫీస్‌ను కదిలించిన సజ్జా తేజ, ఈసారి మిరాయి సూపర్ యోధగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్‌మైథాలజీ చిత్రం ట్రైలర్ ఇంటర్నెట్‌లో దుమ్మురేపుతోంది. కథలో యోధ (సజ్జా తేజ)కు ఎదురుగా బ్లాక్ స్వోర్డ్ (మంచు మనోజ్) అనే శక్తివంతమైన శత్రువు నిలుస్తాడు. అతను నల్ల మంత్ర విద్యలో ప్రావీణ్యం సంపాదించి, అశోక చక్రవర్తి తొమ్మిది పవిత్ర గ్రంథాలను పొందాలని చూస్తాడు. ధర్మరక్షకులు అయిన ధర్మశాల ప్రజలు, యోధను ఆపద నుంచి రక్షకుడిగా పిలుస్తారు. యుగాల క్రితం శ్రీరామచంద్రుడు ఉపయోగించిన దివ్యాస్త్రం మిరాయి దండను యోధ స్వీకరించాల్సి వస్తుంది. ట్రైలర్‌లోని అద్భుత యాక్షన్ సన్నివేశాలు, గ్రాఫిక్స్, ఈగిల్ ఎంట్రీ, చివర్లో శ్రీరాముడి అద్భుత దర్శనం కలిపి గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉన్నాయి. గౌర హరి సంగీతం ఉత్కంఠను మరింత పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. జగపతి బాబు, రితికా నాయక్, జయరామ్, శ్రియా శరణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే భారీ బిజినెస్ సాధించిన మిరాయి – సూపర్ యోధ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# వరదల్లో చిక్కుకున్న హీరో మాధవన్




**కోలీవుడ్,ఆగస్టు28:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు అనేక ప్రాంతాల్లో జనజీవనాన్ని స్తంభింపజేశాయి. ముఖ్యంగా జమ్మూకాశ్మీర్‌లో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వరదల కారణంగా ప్రముఖ బాలీవుడ్, కోలీవుడ్ స్టార్ హీరో ఆర్. మాధవన్ కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాధవన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా తాను వరదల్లో చిక్కుకున్న విషయాన్ని వెల్లడించారు. 17 సంవత్సరాల తర్వాత మళ్లీ ఒకసారిగా వర్షాల కారణంగా లేహ్‌లో చిక్కుకున్నాను. గతంలో "త్రీ ఇడియట్స్" సినిమా షూటింగ్ కోసం ఇక్కడికి వచ్చాను. అప్పుడూ ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నాను. ఇప్పుడు మరోసారి అదే అనుభవం ఎదురవుతోంది" అని మాధవన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం అక్కడ విమాన సర్వీసులు నిలిచిపోవడంతో బయటకు రావడం కష్టమైందని ఆయన తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత నాలుగు రోజుల నుంచి భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కొంతమంది ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా వర్షాలు, వరదలు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. చిన్న చిన్న కాలువల నుంచి పెద్ద పెద్ద చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఎంతో మంది వరదల్లో చిక్కుకున్నారు. ఎన్నో గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. అలాగే పలు రైళ్లు కూడా రద్దయ్యాయి. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా. ఇతర రాష్ట్రాలలోనూ వరదల ధాటికి పెద్ద నగరాలతో పాటు చిన్న చిన్న గ్రామాలు కూడా అతలాకుతలం అవుతున్నాయి. వరదల్లో చుక్కుకున్న వారి కోసం ప్రభుత్వాలు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్ సహాయంతో వరదల్లో చిక్కుకున్న వారిని రక్షిస్తున్నారు.

# ప్రవర్తన సరిగా లేదంటూ టెన్నిస్ దిగ్గజం మెద్వెదెవ్‌కు భారీ జరిమానా



**హైదరాబాద్,ఆగస్టు28:** అమెరికాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మకమైన యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో రష్యన్ టెన్నిస్ దిగ్గజం దనిల్ మెద్వెదెవ్‌కు గట్టి షాక్ తగిలింది. గతంలో అనేక టైటిల్స్ గెలిచి, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో అగ్రగామిగా నిలిచిన ఈ స్టార్ ఆటగాడు, 2025 యూఎస్ ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఓటమి పాలై వెనుదిరిగాడు. అంతేకాదు, ఓటమి తర్వాత ఆవేశానికి లోనై ప్రదర్శించిన ప్రవర్తన కారణంగా భారీ జరిమానా కూడా పడింది. తొలి రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన బెంజమిన్ బోంజి తో మెద్వెదెవ్ తలపడ్డాడు. ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఇరువురు ఆటగాళ్లు శక్తి సామర్థ్యాలను ప్రదర్శించగా, చివరకు మెద్వెదెవ్ ఆశించిన స్థాయిలో ఆడలేకపోయాడు. బోంజి అద్భుత ఆటతీరుతో మెద్వెదెవ్‌ను మట్టి కరిపించాడు. ఈఓటమి మెద్వెదెవ్ అభిమానులకు షాక్‌ఇచ్చింది. నిబంధనలను ఉల్లంఘించినందుకు ఓటమి తర్వాత కోపాన్ని అదుపు చేసుకోలేకపోయిన మెద్వెదెవ్ కోర్ట్‌లో తన బ్యాట్ విరగ్గొట్టాడు. మ్యాచ్ మధ్యలో కూడా ప్రేక్షకులతో అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ మొత్తం వ్యవహారంపై యూఎస్ ఓపెన్ నిర్వాహకులు కఠినంగా స్పందించారు. ఆటగాళ్ల ప్రవర్తనకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించినందుకు మెద్వెదెవ్‌కు 42,500 డాలర్ల జరిమానా విధించినట్లు వెల్లడించారు. మ్యాచ్ ఆడినందుకు నిర్వాహకులు చెల్లించే 1,10,000 డాలర్ల ప్రైజ్‌మనీలో మూడోవంతుకు పైగా మెద్వెదెవ్ జరిమానా చెల్లించాల్సి వస్తోంది. టోర్నీలో భాగంగా మెద్వెదెవ్ ఫ్రాన్స్ ప్లేయర్ బెంజమిన్ బోంజితో తలపడ్డాడు. తీవ్ర ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో బోంజి చేతిలో మెద్వెదెవ్ పరాజయం చవిచూశాడు. ఓ ఫొటోగ్రాఫర్ వల్ల ఆటకు ఆటంకం కలిగింది తొలి రెండు సెట్లను మెద్వెదెవ్ కోల్పోయాడు. అయితే, ఆ తర్వాత పుంజుకుని మూడు, నాలుగో సెట్లలో గెలిచాడు. ఆ తర్వాత బోంజి, మెద్వెదెవ్ మధ్య జరిగిన ఐదో సెట్ హోరాహోరీగా సాగింది. ఈ క్రమంలో ఓ ఫొటోగ్రాఫర్ వల్ల ఆటకు ఆటంకం కలిగింది. ఆరు నిమిషాలపాటు ఆటను నిలిపివేసిన అంపైర్లు. మళ్లీ బోంజికి సర్వీస్ ఇచ్చారు. దీంతో ఛైర్ అంపైర్ గ్రెగ్ తో మెద్వెదెవ్ వాగ్వాదానికి దిగాడు. ఆ సమయంలో ప్రేక్షకులు హేళన చేయగా. మెద్వెదెవ్ కూడా అరుస్తూ వారిని రెచ్చగొట్టాడు. నాలుగో సెట్ గెలిచాక ప్రేక్షకులను చూస్తూ అసభ్య సైగలు చేశాడు.

# బండి సంజయ్, కేటీఆర్ ల మధ్య ఆప్యాయ పలకరింపులు



**గంభీరావుపేట,ఆగస్టు28:** ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాలు వరద నీటితో నిండిపోతున్నాయి. వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక కుటుంబాలు తమ ఇళ్లను విడిచి సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. వరద ప్రాంతాల్లో నేతల పర్యటన లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సిరిసిల్ల జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ మరియు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, అవసరమైన సహాయాన్ని అందించే దిశగా వారు చర్యలు చేపడుతున్నారు. గంభీరావుపేటలో అనూహ్యంగా కలిసిననేతలు గంభీరావుపేట మండలంలో పర్యటన సందర్భంగా ఇద్దరు నేతలు ఒకే ప్రదేశంలో ఎదురుపడ్డారు. ఈ సందర్భంలో ఇరువురూ ఆప్యాయంగా పలకరించుకోవడం విశేషం. రాజకీయ భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, విపత్తు సమయంలో మానవీయ కోణంలో సహకరించడం పట్ల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. వరద స్థితిగతులపై చర్చ పరిస్థితిని దగ్గరగా పరిశీలించిన కేటీఆర్, వరద ప్రభావం, బాధితుల సమస్యలు గురించి బండి సంజయ్‌కు వివరించారు. ప్రజలకు అవసరమైన సహాయం సమయానికి అందేలా చూసుకోవాలని ఇరువురు నేతలు ప్రత్యేకంగా దృష్టి సారించారు. సోషల్ మీడియాలో వైరల్ ఇద్దరు నేతలు కలసి మాట్లాడుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి ప్రజల కోసం కలిసి ముందుకు రావడం పట్ల నెటిజన్లు సానుకూలంగా స్పందిస్తున్నారు.

# జపాన్ లో స్మార్ట్ ఫోన్ వాడకం రోజుకు 2గంటలే.. కొత్త ప్రతిపాదనలు

**టోక్యో,ఆగస్టు28:** జపాన్‌లోని ఓ పట్టణం స్మార్ట్ ఫోన్ వినియోగంపై పరిమితి విధించాలని భావిస్తోంది. పట్టణంలోని 69వేల మంది ప్రతిరోజు రెండుగంటలు మాత్రమే స్మార్ట్ ఫోన్ వినియోగించాలనే ప్రతిపాదన చేసింది. ఈచర్య స్మార్ట్ ఫోన్ వ్యసనంపై తీవ్ర చర్చకు దారితీసింది. జపాన్‌లో ఈతరహా ప్రతిపాదన రావడం ఇదే తొలిసారి. ఈ వారంలో ఐచి ప్రాంతంలోని టయోకే పట్టణ అధికారులు ఈ ప్రతిపాదనను సమర్పించగా, ప్రస్తుతం చట్టసభ సభ్యుల మధ్య చర్చ జరుగుతోంది. విద్య, పని ప్రదేశాలకు బయట మాత్రమే వర్తించే ఈ ప్రతిపాదనను కఠినంగా అమలుచేయబోమని టయోకే మేయర్ మసాఫూమి కోకి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కానీ ప్రజలు తమ స్మార్ట్ ఫోన్ ఉపయోగించే సమయాన్ని తగ్గించేలా ప్రోత్సహించడమే ఈ ప్రతిపాదన ఉద్దేశమని వెల్లడించారు. అక్టోబర్‌లో అమల్లోకి వచ్చే అవకాశం ఒకవేళ చట్టసభ సభ్యుల ఆమోదం పొందితే అక్టోబర్‌లో అమల్లోకి వచ్చే ఈనియమాన్ని. ఎవరైనాఉల్లంఘించినా ఎటువంటి జరిమానాలు ఉండవు. రెండు గంటల పరిమితి అనేది పౌరులను ప్రోత్సహించడానికి ఒక నిబంధన మాత్రమే" అని మేయర్ మసాఫూమి కోకిపేర్కొన్నారు. దీని అర్థం పౌరుల హక్కులను పరిమితం చేయడమో, బాధ్యతలను మోపడమో కాదని, బదులుగా ప్రతి కుటుంబం స్మార్ట్ ఫోన్లతో గడిపే సమయం, ఆ పరికరాలను ఉపయోగించే రోజువారీ సమయం గురించి చర్చించడానికి ఒక అవకాశం మాత్రమేనన్నారు. జపాన్ లో స్మార్ట్ ఫోన్ వాడకం రోజుకు 2గంటలే. కొత్త ప్రతిపాదనలు ఫోన్ లేకుండా స్కూల్‌కు వెళ్లడం మానేస్తున్నారు. వంట చేస్తున్నప్పుడు లేదా వ్యాయామం చేస్తున్నప్పుడు వీడియోలు చూడటం, ఆన్‌లైన్‌లో కొత్త విషయాలు నేర్చుకోవడం, ఇస్పోర్ట్స్ కోసం తర్ఫీదు పొందడం వంటివి రెండు గంటల పరిమితిలోకి తీసుకోరని వెల్లడించారు. రోజువారీ జీవితంలో ఉపయోగకరమైనవి, అనివార్యమైనవి" గా స్మార్ట్‌ఫోన్లను తాను గుర్తించానని కోకి చెప్పారు. కానీ కొంతమంది విద్యార్థులు ఫోన్ లేకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లడానికి నిరాకరిస్తున్నారని, స్కూల్‌కు వెళ్లడం మానేస్తున్నారని అన్నారు. పెద్దలు కూడా కుటుంబంతో గడపలేకపోతున్నారు. పెద్దలు కూడా తమ ఫోన్లు, ట్యాబ్‌లను స్క్రోల్ చేస్తూ నిద్రను తగ్గించుకోవడం, కుటుంబంతో తగినంత సమయాన్ని గడపకపోవడం చేస్తున్నారని చెప్పారు. జపాన్ వార్తాసంస్థ మైనిచి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ప్రతిపాదనపై 120మంది తమ అభిప్రాయాలను ఫోన్, ఈమెయిల్ ద్వారా అధికారవర్గానికి వెల్లడించారు. వీరిలో అత్యధిక మంది (80 శాతం) ఈ ప్రతిపాదన పట్ల అసంతృప్తితో ఉన్నారు. కొందరు ఈ బిల్లుకు మద్దతు పలికారు. ఈ ప్రతిపాదనపై పలువురు సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదన వ్యక్తం చేశారని, ఓ యూజర్ "రెండు గంటల్లో కనీసం ఒక పుస్తకం చదవలేరు. ఒక సినిమా చూడలేరు" అని రాశారని జపాన్ టైమ్స్ రాసింది.



# చైనా స్మార్ట్‌ఫోన్ సంస్థకు యాపిల్, శాంసంగ్ షాక్

**హైదరాబాద్,ఆగస్టు26:** ప్రముఖ చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీకి టెక్ దిగ్గజాలైన యాపిల్, శాంసంగ్ గట్టి షాక్ ఇచ్చాయి. తమ ప్రీమియం ఫోన్లను లక్ష్యంగా చేసుకుని, వాటిని పోలుస్తూ షియోమీ చేసిన ప్రకటనలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ రెండు కంపెనీలు వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశాయి. తమ బ్రాండ్ ప్రతిష్ఠకు నష్టం కలిగించేలా ఉన్న ఈ ప్రకటనలను వెంటనే నిలిపివేయాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశాయి. యాపిల్ ఐఫోన్ 16 ప్రో మాక్స్ కెమెరా ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో షియోమీ తన ఫ్లాగ్‌షిప్ మోడల్ షియోమీ 15 అల్ట్రాను ప్రమోట్ చేస్తూ కొన్ని ప్రకటనలు చేసింది. ముఖ్యంగా ఏప్రిల్ ఫూల్స్ డే రోజున వార్తాపత్రికల్లో పూర్తి పేజీ యాడ్స్ ఇచ్చి, యాపిల్ ఐఫోన్ 16 ప్రో మాక్స్ కెమెరా తమ ఫోన్ ముందు సరిపోదంటూ ఎగతాళి చేసింది. అంతకుముందు మార్చిలో జరిగిన ఇండియా లాంచ్‌లో కూడా ఐఫోన్ కెమెరాను "క్యూట్" అంటూ వ్యాఖ్యానించింది. శాంసంగ్ ప్రీమియం ఫోన్లను ఉద్దేశించి కూడా ఇలాంటి ప్రచారమే చేసింది. చైనా స్మార్ట్‌ఫోన్ సంస్థకు యాపిల్, శాంసంగ్ షాక్ చైనా స్మార్ట్‌ఫోన్ సంస్థకు యాపిల్, శాంసంగ్ షాక్ ఉత్పత్తులను కించపరిచేలా ప్రచారం ఈ తరహా ప్రకటనలు వ్యాపార పోటీ పరిధిని దాటి, తమ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని యాపిల్, శాంసంగ్ ఆరోపిస్తున్నాయి. పోటీదారుల పేర్లను నేరుగా ప్రస్తావిస్తూ, వారి ఉత్పత్తులను కించపరిచేలా ప్రచారం చేయడాన్ని "యాంబుష్ మార్కెటింగ్" అంటారు. ఈ విధానంపైనే ఆ రెండు కంపెనీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. సాధారణంగా స్పెసిఫికేషన్లను పోల్చుకోవచ్చు. కానీ, ప్రత్యర్థి కంపెనీ పేరును నేరుగా వాడకూడదు. దానికి బదులుగా "పోటీదారుల ఫోన్లు అని చెప్పాలి" అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తి తెలిపారు. రెండో త్రైమాసికంలో భారత మార్కెట్లో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో బడ్జెట్ బ్రాండ్‌గా పేరున్న షియోమీ, ఇటీవలి కాలంలో ప్రీమియం సెగ్మెంట్‌లో పట్టు సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) నివేదిక ప్రకారం, 2025 రెండో త్రైమాసికంలో భారత మార్కెట్లో శాంసంగ్ 14.5వాటాతో అగ్రస్థానంలో ఉండగా, షియోమీ (9.6 ), యాపిల్ (7.5 ) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రీమియం మార్కెట్లో తన వాటాను పెంచుకోవడానికే షియోమీ ఈదూకుడు ప్రచారవ్యూహాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈలీగల్ నోటీసుల పై షియోమీ ఇంకా స్పందించాల్సి ఉంది.

# కొవ్వును తగ్గించే పుష్కల ప్రోటీన్లు అందించే పిస్తాపప్పు



పిస్తాపప్పులు కేవలం రుచికరమైనవే కాదు, ఆరోగ్యానికి కూడా గొప్ప మిత్రులు. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడతాయి. అలాగే వీటిలో ఉండేప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు బరువును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణపిస్తాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో దోహదపడతాయి. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి ఉపయోగకరం. క్రమం తప్పకుండా మితంగా తీసుకుంటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలోఉంటాయి. రోగనిరోధక శక్తి పెంపుపిస్తాలు రోగనిరోధక శక్తినిపెంచే అనేక పోషకాలసమాహారం. వీటిలోని రాగి యాంటీబాడీల ఉత్పత్తిని పెంచుతుంది. విటమిన్ రోగనిరోధక పనితీరును బలోపేతం చేస్తుంది. అలాగే సెలీనియం అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ కణాలను రక్షిస్తుంది. జింక్ శరీరంలో వైరల్ ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో తోడ్పడుతుంది. కంటి ఆరోగ్యానికి మేలుపిస్తాలో ల్యూటిన్, జియాజాంతిన్ వంట ప్రత్యేకపోషకాలు ఉన్నాయి. ఇవి కంటి చూపును మెరుగుపరిచి, మచ్చలక్షీణత, దృష్టి మందగింపు వంటిసమస్యలను నివారించడంలో సహాయపడతాయి. కళ్లలో ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి, దీర్ఘకాలిక దృష్టి ఆరోగ్యాన్ని కాపాడతాయి. పేగు ఆరోగ్యం ఫైబర్ పుష్కలంగా ఉండే పిస్తాలు పేగులోని మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడ మేకాకుండా, శ్లేష్మ పొరరోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. దీని వలన శరీరంలో వాపు తగ్గుతుంది. గుండె సంరక్షణ వరకు అనేక ప్రయోజనాలు ఇస్తాయి. పెంపొందించడం నుండి కంటి ఆరోగ్యం, రోజువారీ ఆహారంలో మితంగా పిస్తాను చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవచ్చు.




# ఓటీటీలో కి మామన్ మూవీ

**టాలీవుడ్,ఆగస్టు28:** భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ వీగిగి ప్లాట్‌ఫారమ్‌గా పేరు పొందినని 5 2025లో సూపర్‌హిట్ సినిమాలతో ఎప్పటికప్పుడు ప్రేక్షకులను అలరిస్తూనే ఉంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లో ప్రతి నెలా వివిధ భాషల్లో బ్లాక్‌బస్టర్ సినిమాలు, వెబ్‌సిరీస్‌లు, ఒరిజినల్ కంటెంట్ రిలీజ్ అవుతూ ఉంటాయి. ముఖ్యంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విభిన్నమైన కంటెంట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూ అన్ని వర్గాల అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇప్పటికే అనేక విజయవంతమైన సినిమాలుని 5లో స్ట్రీమింగ్ అవుతూ ఉండగా, తాజాగా మరో అద్భుతమైన కుటుంబ కథా చిత్రం మామన్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. ఆగస్టు 8న తమిళ భాషలో ఈ సినిమా ని5లో స్ట్రీమింగ్ ప్రారంభమైంది. తమిళ ఆడియెన్స్ నుండి మంచి స్పందన లభించడంతో, ఇప్పుడు ఈ చిత్రాన్ని ఆగస్టు 27 నుంచి తెలుగు, కన్నడ భాషల్లో కూడా స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కథేంటంటే ఇన్‌బా(సూరి) చెల్లెలు గిరిజ (శ్వాసిక)కకు పెళ్లై పదేళ్లైనా పిల్లలు పుట్టారు. గిరిజ మొక్కని దేవుడు లేడు. చివరకు ఆమె ఓ బాబుకి జన్మనిస్తుంది. లేక లేక పుట్టిన మేనల్లుడు నిలన్ (ప్రగీత్‌శివన్)అంటే ఇన్‌బాకు అమితమైన ప్రేమ. తనను ప్రేమగాలడ్డు అని పిలుచుకుంటుంటాడు. ఇన్‌బా, రేఖను పెళ్లి చేసుకుంటాడు. లడ్డుకి మామ అంటే ఉండే ప్రేమతో అతనితోనే ఉంటాడు. ఇది రేఖకు నచ్చదు. దీంతో ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంది. చివరకు లడ్డు వల్ల ఇన్‌బా, రేఖ విడిపోతారా? ఇన్‌బాపై నిలన్‌కు ఉన్న ప్రేమను రేఖ అర్థం చేసుకుంటుందా? అనే విషయాలను తెలుసుకోవాలంటే మాత్రం జీ5లో స్ట్రీమింగ్ అవుతోన్న మామన్ సినిమాను చూడాల్సిందే.

# మళ్లీ వాయిదా పడ్డ స్పిరిట్ సినిమా షూటింగ్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే ప్రభాస్ హీరోగా తెరకెక్కిన కల్కి 2898 తిదీ బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్ సాధించగా, ఆ విజయానంతరం ఆయనపై అంచనాలు మరింత పెరిగాయి. ప్రస్తుతం ఆయన ది రాజా సాబ్, ఫౌజీ సినిమాల్లో నటిస్తున్నాడు. ఈ రెండు సినిమాలు వేర్వేరు జానర్లలో తెరకెక్కుతుండటంతో ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ది రాజా సాబ్ డిసెంబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఆలస్యాల కారణంగా ఆ సినిమా వాయిదా పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు ప్రభాస్ మరో సినిమా ఫౌజీ కూడా వచ్చే ఏడాది థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక అందరి దృష్టికేంద్రీకృతమవుతున్న సినిమా స్పిరిట్. ఈ చిత్రాన్ని బ్లాక్‌బస్టర్ అనిమల్ ఫేమ్ సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రభాస్ కెరీర్‌లో ఎన్నో రకాల పాత్రలు చేసినా, శక్తివంతమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో ఆయనను అభిమానులు చూడలేదు. కీలక పాత్రల్లో ఈ సినిమాతో ఆ కోరిక నెరవేరనుంది. ప్రభాస్ శక్తివంతమైన, పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో కనిపించనుండటంతో ఫ్యాన్స్ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఇక విలన్ పాత్రలో కొరియన్ స్టార్ డాన్ లీ నటించనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇది నిజమైతే స్పిరిట్కు మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అంతేకాకుండా ఈ సినిమాలో నటుడు తరుణ్, నటి మడోన్నా సెబాస్టియన్, సీనియర్ నటుడు శ్రీకాంత్ కీలక పాత్రల్లో నటించబోతున్నారని సమాచారం. ప్రభాస్ తండ్రి పాత్రలో మెగాస్టార్ చిరంజీవి కనిపించనున్నారని కూడా రూమర్స్ వస్తున్నాయి. అయితే దీనిపై మేకర్స్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇక స్పిరిట్ షూటింగ్ ఎప్పుడో మొదలవ్వాల్సి ఉండగా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. సందీప్ రెడ్డి వంగా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసి, సెప్టెంబర్ రెండో వారం నుంచి షూటింగ్ స్టార్ట్ అవుతుందని తొలుత ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆ పని అక్టోబర్‌కి షిఫ్ట్ అయింది. తాజాగా లేటెస్ట్ సమాచారం ప్రకారం, ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ డిసెంబర్‌కి వాయిదాపడ్డదంట. సీన్లు అయితే ఎప్పుడో మొదలు కావాల్సిన ఈ సినిమా షూటింగ్ పదే పదే వాయిదా పడుతుండటంతో ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. "స్పిరిట్" మూవీలో ముందుగా దీపికా పదుకొణెని హీరోయిన్‌గా తీసుకోగా కొన్ని కారణాల చేత ఆమెను తప్పించారు. తర్వాత "యానిమల్" బ్యూటీ త్రిప్తి దిమ్రిని తీసుకున్నారు. ప్రభాస్ ప్రస్తుతం "ది రాజా సాబ్" మూవీలో నటిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించి మారుతి కొన్ని సీన్లు రీషూట్ చేస్తుండటంతో ప్రభాస్ మళ్లీ డేట్స్ కేటాయించాల్సి వచ్చిందట. మరోవైపు తను "ఫౌజీ" షూటింగులోనూ పాల్గొంటున్నాడు. ఈ రెండు సినిమాల కారణంగా ప్రభాస్ "స్పిరిట్" మూవీకి డేట్స్ కేటాయించలేకపోతున్నాడని, అందుకే డిసెంబర్ వరకు ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలయ్యే అవకాశం లేదని తెలుస్తోంది.

# భక్తుల కోరికలు తీర్చే కాణిపాకం వరసిద్ది వినాయకుడు



**పోచంపాడ్,ఆగస్టు26:** దేశంలోని అన్ని వినాయక ఆలయాల్లో ప్రత్యేకమైనది కాణిపాక వరసిద్ధి వినాయక ఆలయం. సత్య ప్రమాణాల స్వామిగా ఇక్కడి గణనాథుడు పూజలుఅందుకుంటున్నాడు. రోజు రోజుకూ పరిమాణంలో పెరుగుతూ భక్తుల కోరికలు తీర్చే స్వామిగా పేరు పొందాడు. చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని కాణిపాకం గ్రామంలో స్వయంభూగా వెలిసాడు. ఆలయ చరిత్ర:ఆలయ చరిత్ర గురించి ఎన్నో దశాబ్దాలుగా ఒకకథ ప్రచారంలో ఉంది. పూర్వం విహారపురి అనే గ్రామంలో ధర్మాచరణ పరాయణులైనముగ్గురు వికలాంగ అన్నదమ్ములు వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. పూర్వ జన్మ కర్మ ఫలంగా వారు గుడ్డి, మూగ, చెవిటివారిగా జన్మించారు. ఓ ఏడాది గ్రామం కరవుకాటకాలతో అల్లాడిపోయింది. తాగడానికి నీళ్లుకూడా దొరకని దుర్భరస్థితి ఏర్పడింది. కరవును జయించడానికి ఈ ముగ్గురు సోదరులు తమ పొలంలో ఉన్న ఏత బావిని లోతు చేయడానికి పూనుకున్నారు. బావిని తవ్వుతుంటే ఓపెద్ద బండరాయి అడ్డుపడింది. దాన్ని పలుగు, పారల సాయంతో తొలగిస్తుండగా చేతిలో ఉన్న పార రాయికి తగిలి రక్తంచిమ్మి ఆముగ్గురి పై పడింది. దాంతో వారి వైకల్యంపోయి మామూలు మనుషులయ్యారు. వాళ్ల వెంటనే ఆగ్రామాని పాలిస్తున్న రాజుకు, గ్రామస్థులకు జరిగిన విషయంవివరించారు. అక్కడికి చేరుకున్న గ్రామస్థులు బావిని పూర్తిగా తవ్వగా గణనాథుని రూపం కనిపించింది. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో స్వామిని పూజించి, కొబ్బరికాయలు సమర్పించారు. అలాసమర్పించిన కొబ్బరికాయల నుంచి వచ్చిన తీర్థంకాణిస్థలంలో (కాణిఅంటే ఎకరంపొలం)పారింది. అప్పటినుంచి విహారపురి కాస్త కాణిపాకరంగా మారింది. కాలక్రమంలో కాణిపాకంగా స్థిరపడింది. ఈ క్షేత్రంశివ, వైష్ణవ ఆలయాలకు నిలయం. ఆలయ ప్రాంగణంలో వరసిద్ధి వినాయకస్వామి ఆలయంతో పాటు మణికంఠేశ్వర స్వామి, వరదరాజ స్వామి, వీరాంజనేయ స్వామి ఆలయాలు ఉన్నాయి. బావిలో ఉద్భవించిన వినాయకుడు క్రమంగా పరిమాణంలో పెరుగుతుండటం విశేషం. సుమారు అరవై అయిదు సంవత్సరాల క్రితం ఓ భక్తురాలు స్వామివారికి బహూకరించింది. కవచాలు, 2000వ సంవత్సరంలో మరో భక్తుడు ఇచ్చిన వెండికవచాలు ప్రస్తుతంస్వామి వారికిసరిపోవడం లేదు. ఒకప్పుడు ఇవి స్వామి ఆలంకరణలో భాగంగా వుండేది. భక్తులు వీటిని చూసేందుకు వీలుగా ఆలయంలో ప్రదర్శనగా ఉంచారు. ఇక్కడి స్వామివారి ఎదుట తప్పుడు ప్రమాణాలు చేస్తే శిక్ష అనుభవిస్తారని ప్రతీతి. స్వామివారి క్షేత్రం పక్కనే ఉన్న బాహుదా నదిని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఆనది వైశిష్ట్యానికిసంబంధించిన ఒకథ ప్రచారంలో ఉంది. శంఖుడు, లిఖితుడు అనేసోదరులు స్వామివారిని దర్శించుకు నేందుకు తమ గ్రామం నుంచి బయలుదేరారు. దారి మధ్యలో తినడానికి తెచ్చుకున్న ఆహారపదార్థాలు అయిపోయాయి. అప్పటికి వాళ్లు కాణిపాకానికి చాలా దూరంలో ఉన్నారు. లిఖితుడు ఆకలికి తట్టుకోలేక పక్కనే ఉన్న మామిడితోటలోఓపండు కోసుకుని తింటానని అన్న శంఖుడిని అడిగాడు.